


గురువారం 23 అక్టోబర్ 2025
పేజీలు : 10

# ఆరోగ్య తెలంగాణ వైపు ప్రభుత్వం అడుగులు






# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యాన్ని విక్రయించాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా

ప్రభుత్వ పాఠశాల , అంగన్వాడి కేంద్రం ,

ధాన్యం కొనుగోలు కేంద్రం , ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి




అందోల్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి

చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



# మట్టి అనుమతి ఒక్కరిది.. దండ మరొక్కరిది..

ఇష్టారాజంగా ముప్పిరెడ్డిపల్లి సేఫ్ ఎక్స్ప్రెస్ లోకి మట్టి తరలింపు

మట్టి అనుమతి ఒకచోట అను మతి పేరుతో మరొక్కచోట నుంచి మట్టి తరలింపు

జాతీయ రహదారికి ఆనుకొని ఓ వ్యక్తి పెట్రోల్ పంపు చేస్తుంటే ఇష్టారాజ్యంగా మట్టి పరిశ్రమలకు తరలింపు

అన్నమ్మతి లేకుండా జాతీయ రహదారి పక్క నుంచి కొండాపూర్ పరిశ్రమలకు మట్టి తరలింపు

# ఫోన్లో డాక్యుమెంట్లు చూపించొద్దు

-100 రూపాయల ఫైన్ రాస్తున్న కట్టుకో..
-జోగిపేట పోలీసుల నిర్వాకం

**అందోలు, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** మీ వాహనానికి ఆర్ సి ఉందా? మీకు డ్రైవింగ్ లైసెన్స్ ఉందా? హెల్మెట్ ధరించి ఉన్నారా? అన్నింటికీ మీ సమాధానం అవును అయితే కూడా అక్కడ ఫైన్ కట్టాల్సిందే.. ఆందోలు-జోగిపేట పోలీసులు బుధవారం జోగిపేట అగ్రికల్చర్ ఆఫీస్ వద్ద గల జాతీయ రహదారి 161పై వాహనాలను ఆపుతూ తమకు తోచిన రీతిగా ఫైన్ లు వేయడం పట్ల జనాలు పెదవి విరిస్తున్నారు. బోడ్మట్ పల్లి గ్రామానికి చెందిన చౌస్ సయ్యద్ అనే ఓ వాహనదారుడు తన వాహణం %బూ 35 ూా% 5573 నంబరు గల బండిపై తాను నిర్వహిస్తున్న మెకానిక్ షాప్ లోకి సామాన్లు తేవడానికి లింగంపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా జోగిపేట అగ్రికల్చర్ ఆఫీసు వద్ద సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో చౌస్ సయ్యద్ తన బండిపై హెల్మెట్ ధరించి వస్తుండగా జోగిపేట పోలీసులు ఆపి, ఆర్ సి, లైసెన్స్ చూపించాలని ప్రశ్నించారు. ఆయా డాక్యుమెంట్లు ఫిజికల్ గా తాను క్యారీ చేయలేదని ఫోన్లో ఉన్నవి చూపిస్తానని చెప్పగా అవన్నీ చెప్పవద్దు అంటూ అందుకు అంగీకరించని పోలీసులు ఫైన్ వేసి పంపించారు. ఈ విషయమై బాధితుడు సయ్యద్ వాపోతూ తాను హెల్మెట్ ధరించి ఉన్నప్పటికీ ఫోన్లో ఆర్సి, లైసెన్స్ ఉన్నాయని చెప్పినప్పటికీ తనకు ఫైన్ వేశారని ఇదెక్కడి న్యాయమని, వాహనాన్ని నడిపేందుకు అవసరమైన అర్హతలు అన్నీ ఉన్నా తన దగ్గర కూడా ఫైన్ వసూలు




చేయడం సరికాదన్నారు. అన్ని డాక్యుమెంట్లు ఉన్నా ఫైన్ కట్టించుకోవడం పట్ల జోగిపేట పోలీసుల తీరుపై వాహనదారులు పెద్దవి విరుస్తున్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజల నుండి పైసలు అన్యాయంగా వసూలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.రి

# శివ్వంపేట మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేస్తా,,

మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్తా



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 22బీ** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి తాము సర్పంచిగా ఉన్నప్పుడు శివ్వంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచామని మండల పరిధిలో అందరూ తమ వెంట ఉన్నారని స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా తాము బలపరిచిన అభ్యర్థులు తప్పకుండా విజయం సాధిస్తారని పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్తా విలేకరితో మాట్లాడుతూ అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రజలందరిని తమ కుటుంబ సభ్యుల భావిస్తూ అన్ని విషయాల్లో కాపాడుకుంటామని వారు అన్నారు,కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది వారు అభిప్రాయపడ్డారు,శివ్వంపేట మండల కేంద్రంలోని శిథిలావసులో ఉన్న ప్రాథమిక పాఠశాలను తమ సొంత డబ్బులతో అభివృద్ధిపరచమని ప్రవంతి నవీన్ గుప్తా గుర్తు చేశారు,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపడిందని వారు అన్నారు,స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్తా అన్నారు,తాము మండలంలో అన్ని గ్రామాలు పర్యటిస్తూ ప్రజల విధంగా కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తున్నామని తెలిపారు,

## మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ :** మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు బుధవారం మీడియా తో మాట్లాడుతూ మంత్రి కూతురు సుస్మిత పటేల్ సీఎంపై వేము నరేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వేమునరేందర్ రెడ్డి ఈస్ట్ లో పోటీ చేయలేదు వెస్ట్ లో పోటీ చేసినారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ ఎంజీఎం హాస్పిటల్లో జన్మించినాడు అతనికి 50 సంవత్సరాలు వరంగల్ లో ఇల్లు ఉన్నది వారి తల్లిదండ్రులు తూర్పులో సంబంధాలు ఉన్నాయి సీఎం మంత్రి కొండా సురేఖకు సహకరించడం లేదా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొండల్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం తమ్ములకు గన్మెన్లు ఉంటే తప్పులేదు ఎక్స్ ఎమ్మెల్సీ త్రీ ప్లస్ త్రీ గన్మెన్లు సీఎం కనిపించలేదా సుమంత్ మంత్రి ఇంట్లో ఉంటే పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్లినప్పుడు పోలీసులు ఉండగా మంత్రి సుమంత్ మీడియా సాక్షిగా తన కారులో తీసుకొని వెళ్లడం సుమంత్ ఆగన్ను అది బయటికి తెలియాలని డిమాండ్ చేసారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే మంత్రి కొండా సురేఖ వేములవాడ కోడెల్ సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో భద్రకాళి సభ్యుల విషయంలో నాగార్జున సమంత విషయాలపై కేటీఆర్ మరియు ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై వివాదాలు టెంపుల్ ఎమ్మెల్యే నాగరాజ్ తో పరకాలలో పోలీస్ స్టేషన్ లో సిఐ సీట్లో కూర్చొని పంచాయతీ చేయడం కేఎం కాంటెస్ట్ పొలిటిక్స్ అన్నది ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా జెడ్పిటిసి గా ఎందుకు ఓడిపోయారు ఈ విషయాలు గుర్తు లేదా టిఆర్ఎస్ పార్టీ పరకాల నుండి సహోదరుడిని నిలబెట్టిండు మరి ఎందుకు ఓడిపోయిండు కాంగ్రెస్ పార్టీ నుండి వద్దిరాజు రవిచంద్ర తూర్పులో నిలబెట్టి రవిచంద్ర ఎందుకు ఓడిపోయినాడు మంత్రి కూతురు మా నాన్న గ్రౌండ్ లీడర్ అన్నప్పుడు వీరు ఎలా ఓడిపోయినారు మీరే సమాధానం చెప్పాలి అని రాజనాల శ్రీహరి అన్నాడు...

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల లోనే ధాన్యాన్ని విక్రయించాలి
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆరా
ప్రభుత్వ పాఠశాల , అంగన్వాడి కేంద్రం , ధాన్యం కొనుగోలు కేంద్రం , ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్22** బుధవారం కౌడిపల్లి మండల వెల్మ కన్నె గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి, ధాన్యం కొనుగోలు కేంద్రంన్నీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో దాదాపు 100 కేంద్రాల్లో దాన్యం రావడం మొదలైంది అన్నారు. కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రామాయంపేట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రవాణా అవుతుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. ,మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన గుణాత్మక విద్యకు సోపానాలని, . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీది ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని పదినిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, చిన్నారుల సామర్థ్యాలను పరిశీలించారు. . అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని . అవి ఏ ఏ దశలల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ కి డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు అన్ని బిల్లులు వచ్చాయా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ , ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి , మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ , సంబంధిత అధికారులు, రైతులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మట్టి అనుమతి ఒక్కరిది.. దండ మరొక్కరిది..

**– ఇష్టారాజంగా ముప్పిరెడ్డిపల్లి సేఫ్ ఎక్స్ప్రెస్ లోకి మట్టి తరలింపు**

– మట్టి అనుమతి ఒకచోట అను మతి పేరుతో మరొక్కచోట నుంచి మట్టి తరలింపు – జాతీయ రహదారికి ఆనుకొని ఓ వ్యక్తి పెట్రోల్ పంపు చేస్తుంటే ఇష్టారాజ్యంగా మట్టి పరిశ్రమలకు తరలింపు – అన్నుమ్మతి లేకుండా జాతీయ రహదారి పక్క నుంచి కొండాపూర్ పరిశ్రమలకు మట్టి తరలింపు మనోహరాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపేట గ్రామ శివారులో గురుకుల పాఠశాల వెనుక నుంచి మనోహర బాధకు చెందిన ఓ వ్యక్తికి మైనింగ్ అధికారులు మూడు వేల టన్నులు అనుమతి ఇచ్చారు. ఈ వ్యక్తిని అలసగా చేసుకొని మరో వ్యక్తి ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న సేఫ్ ఎక్స్ప్రెస్ పరిశ్రమలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మరో ఎక్స్చేంజ్ చేస్తున్న షెడ్డులోకి టోల్గేట్ నుంచి వచ్చే మట్టిని సేఫ్ ఎక్స్ప్రెస్ పరిశ్రమలోకి తరలిస్తున్నారు. మైనింగ్ అధికారులు గురుకుల పాఠశాల వెనకాల నుంచి అనుమతిస్తే కళ్ళకల్, జాతీయ రహదారి కి అనుకోని



హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ దాబా హొటల్ పక్కన పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఉచితంగా మట్టి తరలించమని చెప్పగా గురుకుల పాఠశాల వెనకాల ఉన్న అనుమతి పేరుతో పెట్రోల్ బంక్ నుంచి మట్టి కొండాపూర్, పరిశ్రమలకు తరలించారు.

# రైతుల సంక్షేమనికి కాంగ్రెస్ పెద్ద పీట వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవన్ రావు పేట్ (సెర్ప్/ఐకెపి) ద్వారా తుర్కపల్లి గ్రామం లో వానకాలం( ఖరీఫ్)వరి ధాన్యం కేంద్రాన్ని బుధవారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ....రైతు సంక్షేమనికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటను రైతులకె లాభం దక్కాలని తెలిపారు. రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.గతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇష్టానుసారంగా తరుగు పేరు మీద 6 నుంచి 7 కిలోల తరుగు తీసేవారని రైతులకు ఎంతో నష్టం చేసేవారని కానీ మా ప్రభుత్వం మరియు నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఒక్కటిన్నర కిలోల కన్నా ఎక్కువ తరుగు తీయొద్దని అధికారులకు చెప్పడం జరిగింది తెలిపారు. దీనివలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నరు. వరి ధాన్యం కొనుగోలు చేసిన రెండు నుంచి మూడు రోజులలోపే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని అన్నారు. వారి ధాన్యానికి మద్దతు ధర 2388 రూపాయలను అందిస్తున్నామన్నారు.సన్న వడ్లు పండించే రైతులకు



అదనంగా 500 బోనస్ మా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా ఎన్నికల్లో ఇచ్చిన పథకాలే కాకుండా మొన్న జరిగిన గ్రూప్ 1 గ్రూప్ 2 లో క్వాలిఫై అయిన విద్యార్థులకు ఉద్యోగాలు గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నూతన్ కుమార్ నియోజకవర్గ వ్యవసాయ అధికారులు, అధికారులు, నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముస్లిం ఆడబిడ్డ పెళ్ళికి ఎన్ఎంఆర్ యువసేన ఆర్థిక సాయం

**అందోలు, అక్టోబర్ 22, (ప్రజా జ్యోతి):** ముస్లిం ఆడబిడ్డ పెళ్ళికి నీలం మధు ముదిరాజ్ యువసేన ఆర్థిక సాయం చేసి అండగా నిలిచింది. అందోలు మండలం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన యండి. గౌస్ పాషా ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేదరికం కారణంగా కూతురు పెళ్లి విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గౌస్ కుటుంబం ఎన్ఎంఆర్ యువసేనను ఆశ్రయించగా వారు మానవతా దృక్పథంతో స్పందించి రూ. 10,000 లు ఆర్థిక సాయం అందజేసారు. అనంతరం గౌస్ పాషా కుటుంబీకులు నీలం మధు ముదిరాజ్ సేవా గుణాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ.. కుల, మత, జాతి భేదాలు లేకుండా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని, ఆపదలో ఉన్న వారిని మానవతా దృక్పథంతో ఆదోకోవడం మధు అన్న స్వభావం అన్నారు. పేదరికంలో ఉన్న వారికి ఎన్ఎంఆర్



యువసేన ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆంజనేయులు, సలీమ్, నవీన్ లు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంపల్లి సిద్ధారెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**కల్హే ర్. 22 అక్టోబర్. టప్రజా జ్యోతి. ఊ సంగారెడ్డి జిల్లాలోని** నారాయణఖేడ్లో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంపల్లి సిద్ధారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విజ్ఞన్ స్కూల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఓం ప్రకాష్ బీరాదర్ దత్తు, బి.ఆర్.ఎస్.వి అధ్యక్షుడు తూర్కపల్లి అంజగౌడ్, గండ్ల సుధా, హర్షవర్ధన్ రెడ్డి, అరవింద్ రెడ్డి, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా పాల్గొన్న అతిథులు గంపల్లి సిద్ధారెడ్డికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గంపల్లి సిద్ధారెడ్డి సన్మానించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు తుప్రాన్ విద్యుత్ సరఫరాలో అంతరాయం

తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు



**తూప్రాన్ ప్రజాజ్యోతి అక్టోబర్ 22** తూప్రాన్ మండల పరిధిలో 23.10.25 గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తూప్రాన్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. తూప్రాన్ సబ్స్టేషన్ లో కొత్తగా 5 ఎంవిఏ, పిటిఆర్ నూతన ఏర్పాటు కోసం తూప్రాన్ సబ్స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు, విద్యుత్ ఈ సందర్భంగా అయన తెలిపారు.విద్యుత్ వినయోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా అయన కోరారు.

## జూబ్లీహిల్స్ లో విజయమే లక్ష్యం

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**–జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మరోసారి గులాబీ జెండా ఎగరాబోతుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అబద్ధపు హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్, మరో సారి దొంగ హామీలతో వస్తుందని విమర్శించారు. ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డు చూపించి ఆరు గ్యారెంటీలా అమలుపై ప్రశ్నించలన్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండా బిఆర్ఎస్ అభ్యర్థిని ఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు .

# ఆరోగ్య తెలంగాణ వైపు ప్రభుత్వం అడుగులు






-ప్రభుత్వం సమాజ భాద్యత తో ప్రజలకు ఆరోగ్యం , విద్య , వైద్యం
-ప్రతి జిల్లాకు కనీసం 400 పడకల ఆసుపత్రి
-త్వరలో 80 ట్రామా సెంటర్స్ కూడా ఏర్పాటు
-13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్ లతో ఈ హెల్త్ క్యాంప్
రాష్ట్ర వైద్య, అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా

**సంగారెడ్డి , అక్టోబర్ 22 , అక్టోబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** -సామాన్యుడికి భారం కాకుండా అందరికీ అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం సంగారెడ్డి జిల్లా పోలీస్, సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని గార్డెన్ లో జిల్లా పోలీసు కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన ను రాష్ట్ర వైద్య, అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మంత్రి మాట్లాడారు . పోలీసులను వారి కుటుంబాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు . ప్రభుత్వం సమాజ భాద్యత తో ప్రజల ఆరోగ్యం , విద్య , వైద్యం కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . పోలీసు కుటుంబాల కోసం ను నిర్వహించటం చక్కని ఆలోచన అన్నారు . 13 రకాల వైద్య నిపుణులైన డాక్టర్ లు ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొంటున్నారన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతాల వరకు ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు . సామాన్యుడికి భారం కాకుండా అందరికీ అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ .ప్రతి రోజు డయాలసిస్ రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు . రాష్ట్రంలో 160 డయాలసిస్ కేంద్రాలు ఉన్నాయన్నారు . ప్రతి 30 కిలోమీటర్ ల పరిధి లో డయాలసిస్ సెంటర్ ల ఏర్పాటు కు మరో 80 కేంద్రాలను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వెల్లడించారు . త్వరలో 80 ట్రామా సెంటర్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు . హై వే లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి గోల్డెన్ అవర్ ను దృష్టిలో పెట్టుకొని అక్కడ ట్రామా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు . ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసి కీమో థెరపీ అందిస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో మెడికల్ కాలేజీ , 500 ప్రభుత్వ ఆసుపత్రి , అందోల్ లో నర్సింగ్ కాలేజీ , సంగారెడ్డి లో పారామెడికల్ కాలేజీ , క్రిటికల్ కేర్ బ్లాక్ , 5 న్యూ లను , 3 బిల్డింగ్ లను ప్రారంభించామన్నారు . జిల్లాలో వాట్పల్లి లో , తెల్లాపూర్ లో లను ఏర్పాటు చేశామన్నారు . పఠాన్ చెరువు , నారాయణ ఖేడ్ ఏరియా ఆసుపత్రులలో , సదాశివపేట లో డయాలిసిస్ సెంటర్స్ లను ఏర్పాటు చేశామన్నారు . వీటితో పాటు మరో 3 సబ్ హెల్త్ సెంటర్స్ లను మంజూరు చేశామన్నారు . ఈ సందర్భంగా హెల్త్ క్యాంపు లో ఏర్పాటు చేసిన అన్ని విభాగాలను పరిశీలించారు . కియోస్క్ ద్వారా మంత్రి చెక్ చేసుకున్నారు . ఈ కార్యక్రమం లో చేర్మన్ నిర్మల జగ్గారెడ్డి,కలెక్టర్,పి ప్రావీణ్య,ఎస్పీ పరితోష్ పంకజ్., ప్రముఖ వైద్యులు డా కిరణ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు డా రాజు గౌడ్ , సెక్రటరీ డా ఆనంద్ , డా శ్రీధర్ , డా శ్రీహరి లు , జిల్లా పోలీస్ అధికారులు , వారి కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు .

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు
కలెక్టర్ పిలుపు ౦ ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి




**సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి, అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ౦ జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా, భూకమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి, పూర్తి అయిన ఫైళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూటిపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

డాక్టర్ డిగ్గే బాబు



**కల్హే ర్. 22.అక్టోబర్.ట ప్రజా జ్యోతి.** ఈ మానవ హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డాక్టర్ డిగ్గే బాబు అన్నారు. బుధవారం నారాయణఖేడ్ కు వచ్చిన సందర్భంగా ఆయనను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి తన హక్కులను మాత్రమే కాకుండా ఇతరుల హక్కులను కూడా గౌరవించాలి, సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు అందరూ చొరవ చూపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.ఓంప్రకాష్, ఖైసర్, నవీన్, జి. సురేష్ గౌడ్ అభిమానులు సన్నితులు తదితరులు పాల్గొన్నారు.

## అందోలు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి

-ఇతర పార్టీల నుండి వచ్చిన వారికే ప్రాధాన్యం అంటూ అసహనం
-అన్నింటికీ వాళ్లే ముందుంటే మేమెందుకు అనే చర్చ
-పుట్టి మునిగితే కానీ తెలిసిరాదంటున్న నాయకులు
-జోగిపేట మార్కెట్లో మంత్రి దామోదర రివ్యూ మీటింగ్ సందర్భంగా బాహాటంగానే చర్చించుకున్న నాయకులు

**అందోలు, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** ౦ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కూడా గడవకముందే ఆందోలు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి జ్వాలలు రేకెత్తుతున్నాయి. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి వద్ద అధిక ప్రాధాన్యం దక్కుతుండడంతో పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన తమ స్థానం ఏమిటని? కాంగ్రెస్ నాయకులు తమలో తాము ప్రశ్నించుకుంటున్నారు. బుధవారం మంత్రి దామోదర రాజనర్సింహ జోగిపేటలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కార్యాలయం వెలుపల మంత్రిని కలిసేందుకు కొందరు నాయకులు గంటకు పైగా వేచి చూశారు. కార్యాలయం వెలుపల మంత్రిని కలవడం కోసం ఎదురుచూస్తున్న నాయకులు మంత్రిని కలిసేందుకు తమకు అవకాశం రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. కొందరు నాయకులు బాహాటంగానే ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి సముచిత స్థానం లభిస్తుందని పార్టీ కోసం కష్టపడి మంత్రి గెలుపులో కీలక భూమిక పోషించిన తమకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని నిరుత్సాహపడుతూ గ్రూపులుగా ఏర్పడి అందరికీ వినపడేలా చర్చించుకున్నారు. ప్రతీ కార్యక్రమంలో వాళ్లే ముందు ఉండటం ఏమిటి అంటూ వాపోయారు. ఇలా ప్రతిసారి నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహపడేలా జరుగుతుండడం మంచిది కాదన్నారు. పుట్టి మునిగితే కానీ వాటిల్లే నష్టం తెలిసిరాదన్నారు. మంత్రికి నాయకులకు మధ్య ఏర్పడుతున్న సమన్వయ లోపం సరిదిద్దుకోకపోతే తీరని నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రైతు సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు

గతంలో ఎన్నడూ లేని విధంగా రైతు సమూహాలకు అనుమతి
అవసరమైన పరికరాలు సమకూరుస్తాం
సింగూరు కాలువల ద్వారా 40వేల ఎకరాలు సాగులోకి
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాల పెంపు
ఇది రైతు ప్రభుత్వం
జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలు
24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమకై చర్యలు
జోగిపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా మంత్రి దామోదర



**అందోలు, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి):** గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు స్వతహాగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జోగిపేట మార్కెట్ యార్డ్ లో పిఏసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ.. పిఏసిఎస్, ఐకెపి, డీసీఎంఎస్ లతోపాటు రైతు సమూహాలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకొని లబ్ది పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా ఉంటుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. నియోజక వర్గంలో ప్రతీ గ్రామంలో చెరువులు, కుంటలు ఉన్నాయన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి సహకారంతో సింగూర్ ప్రాజెక్టు నుండి కాల్వలు ఇవ్వడం వల్ల ఈ ప్రాంతంలో 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించడానికి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నాలను ప్రోత్సహించి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఆటోమేటిక్ పాడి క్లీనర్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తేమశాతం 17 గా ఉండాలన్నారు. 40 కిలోల 600 గ్రాములుగా తూకం వేయాలన్నారు. సన్నాలకు నిబంధనలు వర్తిస్తాయని, గ్రెయిన్ కాలిబర్స్ పరీక్షించి సన్నాలుగా గుర్తిస్తాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, కళాలి రమేష్ గౌడ్, పాక్స్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, నర్సింలు, వెంకట్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి దామోదర్ రాజనర్సింహా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



అందోల్ మార్కెట్ యార్డులో ధాన్యం
కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి
చివరి గింజ ధాన్యం వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు




**సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాష్ట్రం ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం అందోల్ మార్కెట్ యార్డ్ లో సంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల సంస్థ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు . రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామన్నారు . దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. సంగారెడ్డి జిల్లాలో 216 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధర కు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం దాన్యం పంటల సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు రూ.500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామన్నారు .కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని సహకార సంఘాలు, ఐకెపి, డీసీఎంఎస్ లతో పాటు రైతులు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ల ( ఎఫ్ పి ఓ) ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే వారికీ అవకాశం కల్పించి కొనుగోలు కేంద్రాలను పెంచుతామన్నారు . అందోల్ నియోజక వర్గం లో ప్రతి గ్రామంలో చెరువు , కుంటలు ఉన్నాయన్నారు . 2005 - 06 లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారి సహకారం తో సింగూర్ కాల్వ ఇవ్వడం వల్ల 40 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందన్నారు . నియోజక వర్గం లో వరి , పత్తి పంటలు అత్యధిక విస్తీర్ణంలో పంటలు సాగు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్( రెవెన్యూ )మాధురి , అందోల్ ఆర్డీవో పాండు , రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్ మోహన్ రెడ్డి , ప్రజా ప్రతినిధులు సురేందర్ గౌడ్ , చిట్టిబాబు , కళాలి రమేష్ గౌడ్ , పిఏసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు .

## రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వ హాస్పిటళ్లపై బురదజల్లుతున్నారు

-ప్రజలే వారికి మరోసారి గుణపాఠం చెబుతారు
ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



**సంగారెడ్డి , అక్టోబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వ హాస్పిటళ్లపై బురదజల్లుతున్నరని, వారికి ప్రజలే మరోసారి గుణపాఠం చెబుతారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. బుధవారం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కొంతమంది రాజకీయ నాయకులు పనికట్టుకుని ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా పనిగా పెట్టుకున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు .బస్తీ దవాఖాన్ల ద్వారా ప్రతి రోజూ సుమారు 45 వేల మంది పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నామని, అన్ని రకాల మెడిసిన్ బస్తీ దవాఖాన్లలో అందుబాటులో ఉన్నాయని మంత్రి వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో డయాగ్నస్టిక్స్ హబ్ ద్వారా బస్తీ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు 134 రకాల టెస్టులు చేయిస్తున్నామన్నారు. అంతేకాకుండా డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. 24 గంటల లోపల టెస్ట్ రిపోర్టులు పేషెంట్లకు అందజేస్తున్నామన్నారు.బస్తీ దవాఖాన్లలో మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో, గాంధీ, ఉస్మానియా హాస్పిటళ్లపై పేషెంట్ల రద్దీ తగ్గిందని, మెరుగైన సేవలు అందిస్తున్న వారికి తగిన సూచనలు చేయాలని విమర్శించడం సరికాదన్నారు. పేదలకు వైద్య సేవలు అందించే ప్రభుత్వ హాస్పిటళ్లపై కొంతమంది బురద జల్లుతున్నారని, రాజకీయ లబ్ది కోసం ప్రజాప్రతినిధులే తప్పుడు ప్రచారం ద్వారా ప్రభుత్వ హాస్పిటళ్లపై నమ్మకం సన్నగిల్లేలా చేయడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. ప్రైవేటు హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చే విధంగా వారు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు అంత గమనిస్తున్నారు అన్నారు. సరియైన సమయంలో మరోసారి వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని, ఇలాంటి కుట్రపూరిత చర్యలు మా డాక్టర్లు, సిబ్బంది మనోధైర్యాన్ని దెబ్బతీయలేవని మంత్రి విమర్శించారు. బస్తీ దవాఖాన్లలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా మా ప్రయత్నం ఉంటుందన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్, డాక్టర్ మేడిపల్లి సత్యం,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు..